# నిత్యత్వము నుండి నిత్యత్వము వరకు

## From Eternity to Eternity

రోమా 8:28-30

**పాఠ్యోద్దేశము:** మానవాళి కొరకైన దేవుని ప్రణాళిక యొక్క సంపూర్ణ దృక్పథమును తెలియజేయుట.

## పాఠము

ఈ లోకమును మరియు మానవాళిని సృజించుట కొరకైన మన సృష్టికర్త ప్రత్యక్షతను మరియు ఆయన ఉద్దేశమును బైబిలు గ్రంథము కలిగియుంది. అపొస్తలుడైన పౌలు రోమా క్రైస్తవులకు వ్రాసిన పత్రికలో, బయలుపర్చబడిన దేవుని ప్రణాళిక యొక్క ముఖ్య భాగము ఉంది. వాస్తవముగా, దేవుని ప్రణాళికను వెదకు వ్యక్తి ఈ పత్రిక లేకపోతే ఏమియు ఎరుగని వాడైయుండును. అంతగా ఈ పత్రిక ప్రాథమిక సమాచారమును కలిగియుంది. ఈ సారాంశమునందు సరియైన విశ్వాసము లేకుండా ఒక క్రైస్తవుడు తన జీవితంలో దేవుని చిత్తము పనిచేయునట్లు నిరీక్షింప జాలడు. ఒకవేళ ఈ పత్రిక వ్రాయబడుటకు సందర్భము వచ్చియుండకపోతే, ఈ సిద్ధాంతములు మరొక మార్గములో తప్పక బయలుపరచబడేవి. రోమా పత్రికలో పౌలు పేర్కొనిన సిద్ధాంతములు, మానవుని కొరకైన దేవుని ప్రణాళిక యందు చాలా కీలకమైన పాత్రను వహించాయి. మానవుడు ఇప్పుడు మరియు ఎప్పుడును సంతోషముగా ఉండవలెనననదియే దేవుని ప్రణాళిక. ఈ సిద్ధాంతములపై మనకున్న పూర్తి ఆధారమును అభినందించుటకు ముందు మనము తప్పక సర్వ ప్రణాళికను చూడవలెను.

ఒక కార్యక్రమమును బయలుపర్చుటకు మొదటి మెట్టు సాధ్యమైనంత విశాల దృక్పథమును ఇచ్చుటయే. ఆ దృక్పథము హద్దులను ఆవరించునదిగా ఉండాలి. ఉదాహరణకు, ఒక ప్రాథమిక పాఠశాల విధానమును గూర్చిన ఉద్దేశమును గమనిస్తే మనము తప్పకుండా ఇలా అంటాము "చదవలేని, వ్రాయలేని మరియు లెక్కించలేని ఒక పిల్లవాడిని స్వీకరించి ఆరు సంవత్సరాలలో ఆ పిల్లవాడు ఈ మూడింటిని చేయ గలుగునట్లుగా ఒక ప్రాథమిక పాఠశాల రూపొందించబడినది. ఈ చెప్పబడిన మాట కంటే ఎక్కువ ఈ కార్యక్రమమును చేయడానికి ఇంకా ఉన్నది, కాని ఇది ఒక ప్రాథమిక పాఠశాల యొక్క సాధ్యమగు విశాల దృక్పథమును ఇస్తుంది.

రోమా 8:28-30 లో మానవుని కొరకై బయలుపరచబడగలిగిన దేవుని ప్రణాళిక యొక్క సాధ్యమగు విశాల దృక్పథమును మనము కలిగియున్నాము. నిత్యత్వము నుండి నిత్యత్వమునకు అనుదానిని పౌలు యొక్క వివరణ చేరుతుంది. సంపూర్ణ దృక్పథములున్న అన్ని వివరణలను అధిగమించు ఒక వర్తమానమును సమకూర్చుటకు అతడు నాలుగు ముఖ్య పదములను వాడుతున్నాడు. అవి ముందుగా నిర్ణయించెను, పిలిచెను, నీతిమంతులుగా తీర్చెను, మరియు మహిమపరచెను. మూల పదములైన గ్రీకు పదములకు నిర్వచనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

> ముందుగా నిర్ణయించెను (Predestine) - మొదటిగా గుర్తించుట లేదా ముందుగానే.
>
> పిలచుట (Call) -పిలచుటకు, పేరు పెట్టుటకు.
>
> నీతిమంతులుగా తీర్చెను (Justify) - సరియైనదిగా చేయుట లేదా సరియైనదిగా ప్రకటించుట.
>
> మహిమ పరచుట (Glorify) - ఘనత.

*దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను; ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను; ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను.* *రోమా 8:28-30.*

ఈ లేఖనము సమయము (traverses) గుండా వెళుతుంది. "ఆయనను ప్రేమించువారి కొరకు" ఉన్న దేవుని యొక్క **ముందుగానిర్ణయించిన** ప్రణాళికతో ఇది నిత్యత్వమునందు ప్రారంభమై సమయమింక లేనపుడు నిత్యత్వములోనికి ప్రణాళికను అనుసరించును. నిత్యత్వము నందు "సమయము గడచిపోయిన" తరువాత విశ్వాస ప్రజల కొరకైన ఫలితములను వివరించుటకు "**మహిమపరచెను**" అను పదమును గ్రంథకర్త వాడుచున్నాడు. ఇది రెండు పదములను వదిలి పెడుతుంది : **పిలిచెను** మరియు **నీతిమంతులుగా తీర్చెను**. మనకు తెలిసియున్నట్లుగా ఈ ప్రస్తుత లోకములో ఉన్న ఈ సమయమునందు మానవాళి కొరకైన ప్రత్యేక పరిస్థితిని ప్రతి పదము వివరించును. ఈ రెండు పరిస్థితులు "అంధకార సంబంధమైన అధికారము" మరియు "కుమారుని రాజ్యము" అని కొలొస్స. 1:13 లో వివరించబడెను.

ఆయనను ప్రేమించువారి కొరకు దేవుడు ఒక ఉద్దేశమును కలిగియున్నాడు. అలాగే "దేవుడు జరిగించుచున్నాడు" (causes) అనునది నేడు తన ఉద్దేశము కొరకు ఈ ప్రజలతో దేవుడు చురుకుగా పనిచేయుచున్నాడు అని అర్థము. దేవుని ఉద్దేశము ప్రజలందరి కొరకు ఉన్నది ఎందుకంటే అందరు ఆయనను ప్రేమించుట యనేది దేవుని చిత్తము. 2 పేతురు 3:9 చదవండి. మనము వ్యక్తిత్వములో గుణములో యేసుక్రీస్తు యొక్క సారూప్యము గలవారమవుటయే ఆయన నిత్యమైన ఉద్దేశమై యుండియుండెను. క్రైస్తవులు యేసుక్రీస్తుతో సహోదర సంబంధమును ఆనందించు దురు (హెబ్రీ. 2:11-13). మనము సర్వశక్తిమంతుడైన దేవుని పిల్లలమై యున్నాము (రోమా 8:16).

మానవుని కొరకైన దేవుని ఉద్దేశము యొక్క సంపూర్ణ దృక్పథ వివరణలో పౌలు వాడిన నాలుగు పదములను ఆలోచించెదము. ఈ పదములను పౌలు ఎందువలన వాడియున్నాడో అర్థం చేసుకొనుటకు మన రోమా పత్రిక యొక్క అభ్యాసము సహాయ పడును. ప్రతి పదము అది చూపిస్తున్న యుగము యొక్క క్లుప్తమైన భావనను ఇస్తుంది. క్రింద ఉన్న పట్టికను దయచేసి అభ్యసించుము:

సృష్టియందు దేవుని ఉద్దేశము

| నిత్యత్వము | | | | | నిత్యత్వము |
|---|---|---|---|---|---|
| | ———— కాలము ———— | | | | |
| అనేక సహోదరులలో యేసు జ్యేష్ఠుడగునట్లు మనము తన కుమారుని సారుప్యము గలవారమవుటకు | Time Starts | "ఆదామునందు" సువార్తచేత | "క్రీస్తునందు" విశ్వాసము చేత మనలను | Time Ends | క్రొత్త శరీరముతో దేవుని కుమారులుగా |
| ముందుగా నిర్ణయించెను | | పిలిచెను | నీతిమంతులుగాతీర్చెను | | మహిమపరచెను |

కాలమునకు ముందుగానే అనగా ప్రస్తుత లోకము ఉద్భవించుటకు ముందే దేవుడు ఉండెను. నిత్యత్వము నందు ఆయనతో కూడ యేసుక్రీస్తు ఉండెను. వాస్తవముగా, ఈ ప్రపంచము మరియు దీనిలోని సమస్తము దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా సృజింపబడెను. కొలొస్స. 1:15-20 చదువుము. దేవుడు ముందుగా నిర్ణయించిన ప్రణాళికను కలిగియుండెను. అయితే ఈ ప్రణాళిక యొక్క ఫలితమే సృష్టియందు ఆయన ఉద్దేశము అని మనము చెప్పవచ్చు. ఈ ప్రస్తుత ప్రపంచము ఉనికిని కోల్పోతుంది. కాని యేసు, దేవుని కుమారులైన అందరిని మహిమలోనికి తెచ్చును. ఖచ్చితముగా ఇది దేవుని ముందస్తు ప్రణాళిక. 2 పేతురు 3:7-13 మరియు హెబ్రీ. 2:10 చదువుము. దేవుడు తన నిత్యరాజ్యములో ఉండుటకు ఎక్కువమంది కుమారులను ఆశిస్తున్నాడు. ఆయన వారిని కలిగియుంటాడు.

ఈ ప్రజలు దేవుని క్రొత్త నిబంధనను విశ్వాసమునందు మరియు పశ్చాత్తాపము నందు అంగీకరించినప్పుడు దేవుని క్రొత్త నిబంధన వారిని ఆయనకు కుమారులుగా, కుమార్తెలుగా నుండుటకు ఈ సమయమునందు సిద్ధపరచును (హెబ్రీ. 10:16,17; 2 కొరింథీ. 6:18). రక్తమాంసముల శరీరములో జన్మించిన వారందరికి ఆదాము శిరస్సుగా ఉన్నట్లు బైబిలు ఒక దృక్పథమును మనకు బయలుపర్చుచున్నది. అయితే ఆత్మలో క్రొత్తగా జన్మించిన వారందరికి యేసుక్రీస్తు శిరస్సుగా ఉండును. ఇది మనము తరువాత పాఠంలో వివరముగా తెలిసికొందుము.

కాబట్టి "ఆదాము నందు" ప్రజల కొరకు దేవుని ప్రణాళికను చక్కగా సంక్షిప్తపర్చుటకు "పిలిచెను" అను పదము మాత్రమే మనము చెప్పుదుము. ఆయన ప్రజల్ని సువార్త మూలముగా పిలుచుచున్నాడు. 2 థెస్స. 2:14 చదువుము.

అదే విధముగా "క్రీస్తునందు" ఉన్న మానవుని యొక్క జీవితమును వివరించుటకు "నీతిమంతులుగా తీర్చెను" అను పదము సరియైన పదము. మనుష్యు లందరు పాపులు మరియు రక్తమాంసములతో ఉన్న శరీరములో ఉన్నంత కాలము అదే విధముగా చేయుటకు కొనసాగించెదరు. ఇది నిజము ఎందుకంటే ఆదాము అతిక్రమ ఫలితముగా మనము మంచి చెడులను గూర్చిన తెలివిని పొందుకొన్నాము (ఆది. 3:22). శరీరములో ఈ తెలివిని మనము స్వాధీనము చేసుకొనలేము. మనము శరీరములో ఉండగా జీవితము యొక్క ప్రతి అనుభవములో మంచి నిర్ణయమును మనము తీసుకోలేము. కాబట్టి మనమెల్లప్పుడును పాపులమైయుంటాం. పాపము అనే దానికి ఒక నిర్వచనము ఏమిటంటే గుర్తును కోల్పోవటము. ఏది ఏమైనను, మనము సరియైన వారముగా ప్రకటించబడు ప్రణాళికను దేవుడు కలిగియున్నాడు. అదే "నీతిమంతులుగా తీర్చబడుట" అను దాని యొక్క అర్థము.

అందరును 'ఆదామునందు' జన్మించిరి. ప్రజలందరూ ఆదాము స్వభావమును కలిగియున్నారు. ఒకవేళ మనము దేవుని పిలుపును అంగీకరించినట్లయితే బాప్తిస్మము ద్వారా క్రీస్తు శరీరములోనికి అనగా సంఘములోనికి తిరిగి జన్మించుదము. చూడుము, యోహాను 1:12,13, ఎఫెసీ. 1:22,23. "క్రీస్తునందు" అను దానిలో దేవుని ముందస్తు ప్రణాళిక వాస్తవికతగా మారుతుంది. మనము దేవుని క్రొత్త నిబంధనను అంగీకరించినపుడు మన వ్యక్తిత్వము యేసుక్రీస్తు వలె తిరిగి వృద్ధి చేయబడుతుంది. (గలతీ. 6:15; ఎఫెసీ. 4:22-24) మనము నిత్యత్వములో కుమారునివలె దేవునితో నుండుటకు ఆహ్వానింపబడితిమి. మనము విశ్వాసము చేత నడిచెదము. జీవమును తెచ్చునదియైయుండి నీతిమంతులుగా తీర్చు సిద్ధాంతమును మనము కలిగి యున్నాము. రోమా 5:18. ఒకవేళ మనమిప్పుడున్నది ఈ పరిస్థితి గనుక అయితే, మన శరీరములను మన ఆత్మలు విడిచిపెట్టువరకు మనము నమ్మకస్థులుగా మిగిలిపోవుదుము, తరువాత మన వ్యక్తిగత మహిమ భవిష్యత్తును ఈ క్రింది లేఖనములు వివరిస్తున్నాయి.

*మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను.* *రోమా 8:18*

*మన పౌరస్థితి పరలోకమునందున్నది; అక్కడ నుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తినిబట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును.ఫిలిప్పీ. 3:20,21.*

*మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మన కెట్టి ప్రేమనను గ్రహించెనో చూడుడిబీ మనము దేవుని పిల్లలమే. ఈ హేతువు చేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు. ప్రియులారా, ఇప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. 1 యోహాను 3:1, 2.*

*ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, యెవని వలన సమస్తమును కలుగుచున్నవో, ఆయన అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమల ద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును. హెబ్రీ. 2:10.*

కాలము ముగింపునకు వచ్చిన తరువాత మానవుని కొరకైన దేవుని ప్రణాళికకు మన సంబంధమును వివరించుటకు అపొస్తలుడైన పౌలు వాడిన పదజాలములో శ్రేష్టమైన పదము 'మహిమపరచబడెను'. మహిమపరచబడెను అనునది మన నిత్యత్వమును వివరించునట్లయితే మనము తప్పకుండా విశ్వాసము ద్వారా దేవుని ప్రణాళికను అంగీకరించవలెను. దేవుని క్రొత్త నిబంధను అంగీకరించని వారి కొరకు భిన్నమైన పదము ఉంటుంది. అది "రెండవ మరణము"గా గుర్తించబడినది (ప్రకటన 20:6).

## చర్చకోసం ప్రశ్నలు

1. క్రైస్తవులకు రోమా పత్రిక యొక్క మంచి అవగాహన "తప్పని సరి" ఎందుకు?
2. ఏదైనా ఇవ్వబడిన కార్యక్రమమును ఉత్తమమైనదిగా బయలుపరచుటకు, మొదటిగా చేయవలసిన ఉత్తమమైనది ఏమిటి?
3. మానవుని కొరకు దేవుని ప్రణాళికను సూచించు చిత్రమును వివరించుము?
4. ఈక్రింది పదములను గూర్చిన మీ అవగాహనను మరియు గ్రంథకర్త వాటిని మన మనస్సులలోనికి తెచ్చుటలో గల అతని భావమును తెలుపుము:

   ఎ) ముందుగా నిర్ణయించెను

   బి) పిలిచెను

   సి) నీతిమంతులుగా తీర్చెను

   డి) మహిమపరచెను

5 మానవుని కొరకైన దేవుని నిత్య ఉద్దేశము ఏమిటి?

6. మానవాళిని గూర్చి ముందుగా నిత్యత్వములో ఉద్భవించుటకు తెలుపబడిన దేమిటి?
7. ఇప్పటి సమయమునందున్న ప్రజలందరికి శిరస్సులుగా ఉన్న ఇద్దరు ఎవరు?
8. ఒక గుంపుకు "పిలిచెను" అనునది చక్కగా సరిపడుతుంది. మరొకగుంపుకు "నీతిమంతులుగా తీర్చబడెను" అనునది చక్కగా సరిపడుతుంది. ఎందుకు?
9. మహిమపర్చబడుటకై సిద్ధపడునట్లుగా క్రైస్తవులమైన మనకు దేవుడు ఏమి అనుగ్రహించెను?
10. రోమా 8:28-30 కంఠస్థము చేసి చెప్పుటకై సిద్ధపడుము.